# నీతి పద్య రత్నావళి

## తెలుగు బాల మహా శతకము

**డా॥ గుంజి వెంకటరత్నం**

పూర్వ తెలుగు శాఖాధ్యక్షులు

సి.కె.యం. డిగ్రీ & పి.జి. కళాశాల

వరంగల్.

ఎమెస్కో

1. నాటి లోకరీతి ఆట వెలదులందు
వేమన కవి చెప్పె వేల కొలది
నేటి రీతి కొంత సూటిగా చెపుతాను
తెలిసి మసలుకొనుమ తెలుగు బాల

2. లోకరీతి తెలియ లోకమ్ము తెలియును
జీవితాని కదియె చేతనమ్ము
చేతనమ్ము లేని జీవితం వ్యర్థమే
తెలిసి మసలు కొనుమ తెలుగు బాల

3. నీతి సూక్తులివియె నిండు జీవితమిచ్చు
ఆలకింతు రనెడి ఆశ తోడ
చెప్పుచుంటినయ్య చేకొని మదిలోన
ఆచరించు మెపుడు ఆదరముగ

4. విద్య బుద్ధులకును విఘ్నోప శాంతికి
విన్నవించి మ్రొక్కు విఘ్నపతికి
సకలము సమకూర్చి శాంతి సుఖము లిచ్చు
తెలిసి మసలు కొనుమ తెలుగు బాల

5. తెలుగు బాలలార తెలిసి మసలుకోండి
భయములేదు మీకు జయము కలుగు
సప్తగిరుల నేలు సామి వెంకన మిమ్ము
కాచుగాక మిగుల బ్రోచుగాక